# ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి

## జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ అవార్డు - పురుషుల

గ్రౌండంతా కలియతిరుగుతూ అందరినీ ఉత్సాహపరుస్తూ...క్రికెట్ ఆడే ఓ కుర్రాడికి నాలుగేళ్ల వయస్సులో హఠాత్తుగా అనుకోని పెను ముప్పు వచ్చి పడింది..

ఇంట్లో కరెంటు పోవడంతో ఆ చీకట్లో చూసుకోకుండా పరిగెత్తాడు...

గుమ్మం తలుపులు బలంగా తగలడంతో ప్రమాదం బారినపడ్డాడు..

దాంతో ఒక కన్ను కోల్పోవాల్సి వచ్చింది..మరో కన్నుకు ఇన్ఫెక్షన్ వచ్చి పాక్షికంగా కంటి చూపు పోయింది..

సర్వేంద్రియాణామ్ నయనం ప్రధానమని పెద్దలు ఎందుకంటారో ఆ చిన్నారికి అప్పుడు తెలిసి వచ్చింది..

ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తే అంధకారమైపోతున్నదని కుటుంబసభ్యులు తల్లడిల్లుతున్న సమయంలో ఆ చిన్నారి ధైర్యం కోల్పోలేదు.

ఇక ముందు క్రికెట్ ఆడలేనేమోననే బెంగ ఓ వైపు మనసులో వున్నా సరే మనసుంటే మార్గముంటుందని ముందుకు కదిలాడు.

గుంటూరు జిల్లా నరసారావుపేటలోని లూథెర్న్ అంధుల పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు.

ఆ తర్వాత ఇంటర్, డిగ్రీ చదువులను చదువుతూనే పట్టుదలగా క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు.

ప్రాంతీయ, జాతీయస్థాయిల్లో అనేక క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొన్నాడు...ఆ తర్వాత 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రవేశించాడు..

భారతదేశ అంధుల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌గా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మ్యాన్‌గా, రైటార్మ్ పాస్ట్ బౌలర్‌గా సేవలందిస్తూ అనేక ఘన విజయాలు సాధించాడు...

2016 నుంచి కేప్టెన్‌గా ఉత్తమస్థాయి క్రికెట్‌తో అభిమానులను అలరిస్తున్నారు.

గుంటూరు జిల్లా గురజాలలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి....తనకెదురైన అడ్డంకులన్నిటినీ ఎంతో ఓపిగ్గా ఎదుర్కొన్నాడు... విశిష్టమైన ఆటతీరుతో ఇప్పటికే 80 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, యాభైకి పైగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను సాధించిన అజయ్ కుమార్ రెడ్డి ఎన్నోసార్లు భారత క్రికెట్ జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు.

భారతదేశ అంధుల క్రికెట్ జట్టు కేప్టెన్‌గా అసాధారణమైన నాయకత్వ లక్షణాలతో ఆసియా కప్, రెండో టి 20 వరల్డ్ కప్, ఐదో వన్ డే ఇంటర్నేషన్ వరల్డ్ కప్పులను సాధించారు అజయ్ కుమార్ రెడ్డి. ఆయనకు స్పోర్ట్స్ కేటగిరీ.. పురుషుల విభాగం ...జ్యూరీ స్పెషల్ రికగ్నిషన్ అవార్డును ఇచ్చి సాక్షి సత్కరిస్తోంది..